# GOVERNMENT DEGREE COLLEGE - TANDUR
# VIKARABAD.DIST. TELANGANA STATE

(Affiliated to Osmania University)

# JIGNASA – STUDENT STUDY PROJECT

(Under the aegis of Commissionerate of Collegiate Education, Government of Telangana)

**SUBJECT: ECONOMICS**

**2018-19**

## SUBJECT: ECONOMICS

**Title: EVALUATION OF TELANGANA DRINKING WATER GRID MISSION BHAGIRATHA**

**Submitted by**


1. K. Venkatesh - B.A (H.E.P) II Year, Roll No – 204017129528
2. G. Bhaghya laxmi - B.A (H.E.P) III Year, Roll No – 204017129517
3. Asma - B.A (H.E.P) III Year, Roll No – 204016129503
4. K. Raju - B.A (H.E.P) III Year, Roll No – 204016129520
5. B. Srilatha - B.A (H.E.P) III Year, Roll No – 204016129507

Under the Supervision of Seri. Mahender Reddy, Lecturer in Economics,

Government Degree College, Tandur. Vikarabad.Dist.

## INDEX

| S.No | Content | Page No's |
|---|---|---|
| 1 | Title and Introduction | 1-2 |
| 2 | Aims and objectives & Hypothese | 2-3 |
| 3 | HypothesesndReview of Literature | 4-10 |
| 4 | Findings | 11-12 |
| 5 | Research Methodology | 12 |
| 6 | Conclusion | 13 |
| 7 | References | 14 |

**TITLE: TELANAGANA DRINKING WATER GRID**
**MISSION BHAGIRATHA**





**Sri K.Chandrashekar Rao**
**Honourable Chief Minister**
**and Chairman, TDWSCL.**

# తెలంగాణ త్రాగు నీటి ప్రాజెక్ట్ - మిషన్ భగీరథ – సమగ్ర విశ్లేషణ

## (ఇంటింటికి త్రాగు నీరు, ఇల్లాలి కష్టాలు తీరు)

**పరిచయం : (Introduction)** ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాట అనంతరం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో 29 వ నూతన రాష్ట్రంగా జూన్ 2వ తేది 2014న ఏర్పడింది. 1956 నుండి ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ఉన్న తెలంగాణ 10 జిల్లాలతో అవతరించింది. 1948 వరకు నిజాం రాజు పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రం స్వతంత్ర రాష్ట్రంగా ఏర్పడి 1956లో ఆంధ్ర రాష్ట్రంతో విలీనమై ఆంధ్రప్రదేశ్ గా ఏర్పడింది.

ప్రాంతీయ, ఆర్థిక వ్యత్యాసాల మూలంగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలైనది. 1969లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలై హింసాత్మక సంఘటనలు, సమ్మెలు, ఆత్మహత్యలు, ఉద్యమాలు అన్ని జిల్లాలో జరిగింది, కాని ప్రజల ఆకాంక్ష ఆనాడు నెరవేరలేదు. తిరిగి 2001లో ఉద్యమం ప్రారంభమై అన్ని వర్గాల ప్రజలు చిత్తశుద్ధితో ఉద్యమించడం వలన జూన్ 2, 2014 నాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రం 1,12,077 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం కలిగి 3,52 కోట్ల జనాభాతో దేశంలోనే 12వ పెద్ద రాష్ట్రంగా అవతరించింది. రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ భారతదేశంలో 5వ పెద్ద నగరంగా ఉన్నది.

నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి E.S.L. నరసింహన్ గారు మొదటి గవర్నర్ గా నియమితులు కావటం జరిగింది. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి మెజార్టీ సీట్లు (TRS- పార్టీ) సాధించటం వల్ల ఆ పార్టీ రథసారథి అధ్యక్షుడు, శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు మొదటి ముఖ్యమంత్రిగా ఎన్నిక కావటం జరిగింది. కొత్త రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన ఈ తరుణంలో రాష్ట్ర పునఃనిర్మాణం కోసం మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావు గారు దృడ సంకల్పంతో త్వరితగతిన సంస్కరణలు

WATER GRID PYLON





చేపడుతూ, ప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాడు, రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర సర్వతోముఖ, సమ్మిళిత అభివృద్ధికి, మరియు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చే ప్రయత్నంలో భాగంగా అన్ని రంగాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను ప్రారంభించటం జరిగింది. అందులో భాగంగా రైతుల అభివృద్ధి కోసం రుణమాఫీ, కోటి ఎకరాలకు సాగునీరు, చెరువుల పునరుద్ధరణ వంటి పథకాలు, మహిళా మరియు శిశు సంక్షేమం కోసం KCR కిట్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, షి క్యాబ్స్, గ్రామీణాభివృద్ధి కోసం గ్రామ జ్యోతి, గొర్రెల పంపిణీ, మిషన్ భగీరథ, పట్టణాభివృద్ధి కోసం అమృత ధార, మిషన్ భగీరథ, ఉచిత వైఫై, SC, ST, మైనార్టీ వర్గాల వృద్ధి కోసం భూమి కొనుగోలు, షాది ముబారక్, ST, మైనార్టీ రిజర్వేషన్ల పెంపు మరియు ఆసరా పెన్షన్, ఆహార భద్రత, హాస్టలకు సన్న బియ్యం, తెలంగాణ అమరవీరుల కుటుంభాలకు ఆర్థిక సహాయం, స్వచ్ఛ హైదరాబాద్, T-SAT మొదలగు సంక్షేమ, అభివృద్ధి పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది.

అదేవిధంగా బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ ఆడబిడ్డల మంచినీటి కష్టాలను తీర్చటం కోసం, ఇంటింటికి నల్లాలను బిగించి మంచి నీరును అందించే మరొక చారిత్రాత్మకమైన కార్యక్రమానికి శ్రీకారాన్ని చుట్టడం జరిగింది, అదే తెలంగాణ త్రాగు నీటి ప్రాజెక్ట్ - మిషన్ భగీరథ. (Telangana Drinking Water Grid Project – Mission Bhagiratha).

## ఈ పథకం లక్ష్యాలు & ఉద్దేశాలు : (Aims & Objectives of the scheme)

1. రాష్ట్రంలోని 25 వేల నివాస ప్రాంతాలకు నల్లాల ద్వారా సురక్షిత మంచి నీరు అందించటం.
2. గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ ఇంటికి రోజుకు 100 లీటర్ల మంచి నీటిని అందించటం.
3. మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీల్లో ప్రతీ ఇంటికి రోజు 135 లీటర్ల మంచి నీరు అందించటం.

# Model of the project – Mission Bhagiratha




